# యదార్థవాది

## 1

సూర్యకుమారి కాలేజీకెళ్తున్న దోవలో దాయాదుల యిల్లు వస్తుంది దాయాది సోదరి కళ్యాణి చింతాకంత కళ్లు చీనీ వళ్లంటి పళ్లు, మనిషి దంతంరంగులో ఉంటుంది, చిక్కని పొట్టిగా వున్న జుట్టు దువ్వుతున్నది. సేలు కనపడాలని. దువ్వెనయెండవేపు పెట్టి చూస్తున్నది. సూర్యకుమారి కంట బడింది.

యేమే సూరీ! అప్పుడే కాలేజీతీశారూ? మీ అక్కయ్య నాగరత్నం తప్పిందిటగా, అహం, యెవరో అన్నారులే, నిజ మౌనా కాదా అని తెలుసుకుందామని అడిగాను. అన్నది నల్లని పేను కంటబడితే చిటుక్కున దువ్వెన మీదేకుక్కింది,

"మీ పెద్దన్నయ్య సోమయాజులు బెంగుళూరునించి వచ్చాడా? మెల్లిగా నడిచివస్తూ దగ్గరకొచ్చేసింది సూర్యా కాంతం ఉత్తరాలొస్తున్నాయా? మా మేనత్తకొడుకు బెంగు ళూరు వెళ్తున్నాడు మీ అన్నాయి చదివే కాలేజీలోనే సీటొ చ్చింది. మీ అన్నాయి సోమయాజుల కిమ్మని యేమైనా యిస్తారా తీసికెళ్తాడు. నవ్వుమొహం తేటగావున్నది.

కళ్యాణి మొదట వెలవెలబోయింది. తెప్పరిల్లింది.

నీకు కోపమెందుకు? తెలుసుకుందామని అడిగాను. అది తప్పే నొవ్వనాడటం నీకిష్టం అలవాటుకూడానూ.

తెలిసిన విషయమే నాచేత చెప్పించాలని గదూ నీవద్దే కం? అదేనీ అలవాటు. యెదుటి వారి చేతే వాళ్లకు బాధగలి

గేట్టు చెప్పిస్తూ వుంటావు అప్పుడు వినోద కలిగినవ్వువస్తుంది.

గెలపలేక కళ్యాణి దువ్వెన జుట్టులో దూర్చి లోపలికి వరుగెత్తింది.

మార్యకుమారి ముందుకు నడిచింది.

నాన్నియ్యా! అసూరీడు, అన్నాయి సంగతి తెచ్చి, యెత్తి హొడువుగా మాట్లాడింది. అన్నాయి బెంగుళూరునించి, సినిమాలో చేరుతానని వెళ్ళినట్టూ, కాలేజీలో అబ్బాయిలెవరో దీన్ని మరిగినవాడు చెప్పివుండాలి. నన్నేడిపిస్తుందీ? దాని పనినువుపట్టాలి. మరీ మొరటుగా, వీధిలోనే అరుస్తూ వెళ్తుంది అని యేడుపు మొహం పెట్టింది.

కళ్యాణి తండ్రి సూర్యకుమారికి టావవరస అవుతాడు. చక్కని క్రాపున్నా, దాగి తొంగి చూసే పిలకావున్నది. చెయిన్‌స్మోకింగ్ కార్పొరేషన్‌లో ఉద్యోగం.

దాని సంగతి నాకు తెలుసులే. నవ్వుతూనే అంటిస్తుంది దానిసంగతినె చూస్తాలే. నువ్వు వంటింలోకి పోయిచూడు కూరేమైనావున్నదా. దొడ్లోయేదైనా ఆకుకూరలేదూ. గోంగూర మొక్కలుండాలే, బచ్చలీ, తోటకూర. యీపూటకుకానీ సాయంకాలం కూరలు తెస్తా మీఅమ్మ దానితల్లికి తమ్ముడికి తమ్ముడికి ఒంట్లో బాగలేదని, పుడకేయకుండానే పొద్దున్నే వెళ్లిపోయింది, వాళ్ళ కడపాదడపా జబ్బు చేస్తుందీ. క్రింద పెడతారువాళ్ళని అనిస్నానానికి వెళ్ళిపోయాడు కుమారస్వామి ఆసాయంకాలం గేమ్పు అయాక సూర్యకాంతం కాళ్లీడ్చుకుంటూ కాళ్లకు చెప్పులన్నా లేకుండా యింటి కొస్తున్నది.

సూర్యాస్తం మయమైంది. కాని బాగా వెల్తురున్నది, ఇంటి ముందు ఖాళీ ప్రదేశంలో నుంచం మీద బావ కుమారస్వామి కూచుని, సిగరెట్ కుడిచేతి వేళ్లమధ్యవుంచి తగలేస్తూ ఆనాటి దినపత్రిక పట్టుకుని ముందు పేజీ చదువు తున్నాడు. సూర్య కాంతాన్ని అల్లంతదూరానే చూశాడు. ఇంటిముందుకు రానిచ్చి పిలిచాడు. వచ్చి నిలబడింది. నవ్వుతున్నది యేమిటన్నట్టు చూసింది. వీధి తలుపు వెనకదాగి తొంగిచూస్తున్న కళ్యాణిని చూసి, చూడనట్టూరుకున్నది.

ఇటువేపు చేలుదగ్గరగా వున్నాయని, చేలవేపివొంటరిగా వెళ్లకు. నయమౌచ్చిందానీకూ. కుర్రాళ్ళ కళ్ళు నీమీదేవుం టాయి. నీవెంట పదిమంది కుర్రాళ్ళు పడితే, పరుగెత్తి చేలల్లోకి పారిపోయినావుట. పక్కింటి తిరుపతిరాజు అన్నాడు. నిన్నే ధన్నా అంటే. నీమీదనిందలేస్తే వినలేను. అని పొగపీల్చి సిగరెట్ దులిపాడు చిటికెనవేలుకీ అనామికకీ మధ్య సిగ రెట్‌నిలికిగుప్పిలి మూసి నోటిమీద పెట్టుకుని పీలుస్తాడు స్వామీ చిటికెరేస్తే సిగరెట్ పొడిరాలుంది.

అలాగే అనినవ్వి ఇదుగో బావా! యివాళనాకు వస్త్రతాం పోటిలో యీరెండు గొల్డ్‌కవరింగ్ బిళ్ళలూ, మంగళసూత్రా లల్లే వున్నాయి. మధ్యలో యెర్రరాయి, కొందికి యెక రాయిా బాగాలేవూ? బహుమతిగా యిచ్చారు. నేసీబాగా చెప్పానన్నారు. మాఅక్కపేరు లక్ష్మి. కానీ మెళ్లో యెర్రతాడు తప్పితే దానికి మంగళ సూత్రాలులేవు. అని భర్తవున్నాడని గుర్తు, ఇవి గుచ్చుకుని మెళ్లో వుంచుకోమని యిస్తా. వచ్చా కంత బంగారు బిళ్ళలేదు తాడుకి అని నవ్వుతుంది. ఇవిగో

రెండు రవికల గుడ్డలు శ్రావణమాసం గదూ, అక్కయ్యకియ్య రవిక గూడా లేకుండా పండినండా బట్టకప్పుకుని కూర కొనటానికి వెళ్తుంటే చూశాను అన్ని రవికలు చిరిగిపోయాయి అని నవ్వింది అక్క. ఈరెండు దానిమ్మపళ్లూ నీకు మా లెక్చరరు యిచ్చింది. వాళ్లింటికెళ్ళి వాళ్ళమ్మగారిని స్నానం చేయించి, బట్టలు కట్టబెట్టి వస్తుంటే యిచ్చింది. మాలెక్చరరు ఆమెతల్లికి యడమ వేపు పక్షవాతం వచ్చివారం రోజులైంది, అని తాపీగా చెప్పి అన్నీ బావపక్కన మంచం మీదుంచివెళ్ళి పోయింది. కళ్యాణి వచ్చి అన్నీ తీసుకుని, యింట్లోకి పరుగెత్తింది. కుమారస్వామి సూర్యకాంతం వెళ్ళిన వేపేచూశాడు, బాగా చీకటి పడింది చిటికెవేసి సిగరెట్ నుశిదులిపాడు.

సూర్యకాంతం యింటికి వెళ్తూనే బట్టలు మార్చుకుని కాళ్లు కడుక్కుని యిల్లుచిమ్మి కుంపటి వెలిగించి టీకి నీళ్లు పెట్టింది. దొడ్లోకెళ్లి కరివేపాకు కోస్తున్నది. ఉప్మా చేయాలి తల్లి పూర్ణమ్మ సుడిగాలిలాగా, దొడ్డిపై వున్న భవంతిలోంచి వచ్చింది,

ఇంతసేపెక్కడున్నావే సూరీ, పొద్దూక్క ముందు వచ్చేయాలని తెలియదూ పెళ్లీడు రాలానీకూ. పాపాయివా? దీపం పెట్టావూ? అని పురిమింది.

కుమారస్వామి బాన దోవనిలేసి నీవల్లే నేబుద్ధి గరపాడు, అదయాక కొంతదూరం వచ్చేప్పటికి ఒకమ్మాయి స్టూడెంట్, నావెనకాలేవచ్చి పక్కగానడుస్తూ, నీతమ్ముడి పేరుచెప్పి వాళ్ళిల్లు తెలుసా? ట్యూషన్ చెప్తారమ్మ వ్వారు. ఇల్లుతెలియక

తిరుగుతున్నాను, ఇదివరకో స్టూడెంట్ యింటికివచ్చి చెపుతుంటే, నేనూ అక్కడే చెప్పించుకునే దాన్ని, అస్టూడెంట్ యింటికి రావటంలేదుట. నేను మెట్రిక్ పరీక్షవ్రాయాలి. లెక్కలు బొత్తిగారావు. అయనబాగా చెప్తారు. అంటూ నా తోవచ్చింది వాకిట్లోనిలబడివున్నది వోయి జవాబివ్వు. లేక వోతే వెంటబెట్టు కెళ్ళి నీతమ్ముడి యిల్లుచూపించా అన్నది సూర్యకాంతం

తల్లి తలవిసిరి పళ్లు పటపటలాడించింది, వాకిట్లో కెళ్ళింది తనతమ్ముడి యిల్లు గుర్తుచెప్తూపూగుతూ నవ్వుతూ ఆ స్టుడెంటు వివరాలడుగుతున్నది

ఈలోపల సూర్యకాంతం టీ ఉప్మా చేసింది రెండు దీపాలూ పెద్దవిచేసి తీగకుతాకించింది, ఒకటివరండాలో తాకించింది

టీ ఉప్మా ట్రేలోవుంచి వరండాలో చాపమీదుంచింది.

ఇలావచ్చి యీ చాపమీద కూచోవోయ్! ఇవిగో నీళ్ళు చేతులూ కాళ్లూ కడుక్కో మా మామయ్య యిల్లు దూరమే ఇదితిని టీ తాగివెళ్ళచ్చు అని తానూకూచున్నది.

అస్టుడెంటూవచ్చింది

పూర్ణమ్మ లోలికివెళ్ళి చిన్నసాసర్లో వుప్మా పెట్టుకుని నెయ్యివేసుకుని తిన్నది వేడిగావున్న టీకప్పు సాసరూ అందుకుని. సాసర్లోకి ఒంపుకుంటూ తాగింది అవి అక్కడుంచేసి దొడివేపు వెళ్లింది పక్కింటామె సత్యభామమ్మ పిలుస్తున్నది

ఆ అమ్మాయి మీయింటి కెందుకొచ్చింది పూర్ణమ్మ! దాని సంగతి మీకు తెలియదా?

యేమో, నేనిదివరకు చూడలేదా అమ్మాయిని ట్యూషన్ చెప్పించు కుంటుందిట.

నువేనా ట్యూటరు? అని సత్యభామ నవ్వింది,

నేనుగాదు నాతమ్ముడు వూరికీ చివరవున్నాడు వాడి స్వంతయింట్లో ఇట్లు గుర్తుచెపుతున్న.

అట్లా చెప్పమరి ట్యూషన్ పేరు పెట్టి, ట్యూటర్ని లొంగ దీస్తుందది. యేంపరీక్ష కెళ్తుందిటా! ముందది దాక్షరమ్మ చేత పరీక్ష చేయించుకుంటే మంచిది. వయస్సెంతని చెపుతున్నదీ? పద్దెనిమిదా పదహారా? దానికి పాతికేళ్లునిండిస్తై, ఇదివరకో సారి ట్యూషననేమిషతో వెళ్ళి పరీక్ష వ్రాయటం మానేసి, బిడ్డను గన్నది. పైకి నంగనాచిలాగా కనిపిస్తుంది. తెసిలినట్లు నవ్వింది.

అట్లాగా నాకు తెలియదు. నాతమ్ముడికి దీని సంగతి చెప్తా. అని యింటి కొచ్చింది పూర్ణమ్మ కూతురు కుక్కరు స్టౌ మీద పెట్టి, కుంపటిమీద కూరవేయిస్తున్నది. యేదా తిప్పలాడి, దాన్ని తోలుకొచ్చా వెందుకు?

నీతమ్ముడింటికి వెళ్లింది రమ్మన్నాడుట ఫస్టాసులో పాసుచేయిస్తాడుట, బి.ఎ. కూడా చెపుతాడుట బాగా ఆశలు పెంచాడా అమ్మాయికి ఆశాపాశముతా కడున్నిడపు

అంటుండగా తల్లిమూతివిరిచి మెటికలు విరిచి, స్నానం చేసి జపం చేసుకోవాలని వెళ్ళిపోయింది దొడ్లోకి

## 2

సావిత్రి గౌరిదేవి నోముపట్టి కామేశ్వరి పేరంటం పిలవటానికి వచ్చింది సూర్యకాంతం కంటబడలేదు లోపలికడుగేసింది పులిలాగా పూర్ణమ్మ యెదురొచ్చింది, కామేశ్వరి వవ్వుతూ అడిగినది

బంధు విరోధి లేదండీ యింట్లో?

తల్లి నవ్వింది మాఅమ్మాయేనా? అదంటే అందరి పొంట్లూశోధించి బైటబెట్టరాదంటే నన్ను లెక్కచేయదు ఆచదువు మాన్పించి పెళ్ళిచేస్తేనేగాని పొగరణగదు నే చెప్తాలే కామేశ్వరి పిలిచి వెళ్ళిందని, ఇంకావూళ్ళో కెళ్ళి పిలుచుకోవాలేమో మీ అబ్బాయికెన్నో నెల?

ఉంటాలెండి ఫరవాలేదు తలుపు కానుకుని నిలబడే అన్నది కామేశ్వరి చదువెట్లా మాన్పిస్తారూ? సూర్యకాంతానికి మెరిట్ స్కాలర్‌షిప్పు, బహుమతులూ వస్తునేవున్నాయి జీతం కట్టక్కర్లేదుగా పెళ్ళిచేసింది మొదలుకొని, ఊపిరి సలపని పని కానుపులూ, అన్నిటికీ మొగుడి అనుమతీ, అత్త అనుమతీ, మామ అనుమతీ తెచ్చుకోవాలి బావగారి ఖ్య మరదలి మీదే వాలివుంటై వాడిపెళ్ళాం వాడికి ముసలమ్మలాగా తనకంటెపెద్దదిలాగా కనిపిస్తుంది వాడికి లేదా తోడికోడలు అర్ధాంతరంగాచస్తుంది తేరగా తమ్ముడిపెళ్ళాం అందాలి, దాన్ని చదువుకో నివ్వరాదూ, పెళ్ళయితే బాగుపడుతుంధనెట్లా చెపతారూ?

పూర్ణమ్మ నవ్వుతూ ఊగుతూ అన్నది. 'మెత్తగా తంతాడు మొగుడు అత్తగారు నోరెత్తనివ్వదు అక్కడితో నోరుటక్కునమూతపడుతుంది,

అనుభవంమీద చెపుతున్నట్లున్నారే. అని రోడ్డువేపు చూసింది కామేశ్వరి. సూర్యకాంతం వస్తు కంటబడింది, అదుగో వచ్చేస్తున్నాది.

సూర్యకాంతం మెట్లెక్కి వరండాలో కొచ్చింది.

కామేశ్వర యెదురుగా వెళ్ళింది బొట్టు పెట్టింది.

సావిత్రి గౌరిదేవి నోమువోస్తున్నా సూరీ, నువ్వురాత్రి యేడున్నరకి రావచ్చు పేరంటానికి పొద్దుటిపూట నీకు వీలు కాదనుకో కాసేపు నాదగ్గర కూచుందువుగాని మా అబ్బాయికి వదోనెల వెళ్ళింది, చేతుల్లోనిలవడు, వాడిని పట్టుకుందువు గానిరా. అన్నది.

వస్తాలే లోపలికిరా టీ తాగి వెళ్దువుగాని దొడ్లో తులసికోట దగ్గర కూచుందాం రా అన్నది సూరీడు

తల్లి కోపంగా చూసింది యడమవేవు యెదురుగావున్న యింట్లోనించి భ్రమరాంబ చెయ్యూపి పిలుస్తుంటే వెళ్లింది.

సూర్యకాంతం చిరిచాపవేసింది. చూచో కామూ, దుస్తులు మార్చుకొస్తా, ఇదుగోనాకు ఒక్కరోజూ చదువుకి నాగాపెట్టి నందుకూ, ఆరోగ్యంగా వున్నందుకూ, యీకథల పుస్తకం యీనవల యిచ్చారివాళ. ఇవి చూస్తువుండు బొమ్మలున్నాయి

టీ చే చెసి కప్పుల్లోపోసి. పకోడీలు' వండి, పాయిస్యం ఆర్పి వచ్చింది ఇద్దరూ టీతాగుతున్నారు.

నీకు పెళ్లిచేస్తే, "బంధువిరోధం" కట్టుబడుతుంది అంటున్నది. మీఅమ్మ సంబంధాలు చూస్తున్నారా?

అడొక నాటకం వేడుకకోసం అడుతారు. నన్నువంపేస్తే మాఅమ్మ పెత్తనాల కెట్లా వేళ్తుంది? కట్నమివ్వదు నావంటి మీద బంగారం పెట్టదు పండగలకి అల్లునికేమిస్తుదిటా? అసలు వూళ్లోనే వుండదు. మనస్వంతఘోష వినే అల్లుడొస్తాడా? వాడి ఘోష మనం వినాలి, మా అమ్మకంత సహనమున్నాదా? వాళ్ళవంశవృక్షం యెంత గొప్పదో తలుచుకుని, అంతగొప్ప పంచాంగకర్త కూతుర్ని అనుకుంటూ అల్లుడిని దులిపేస్తుంది. నువ్వెంతజేసు నీఉద్యోగమెంతజేసు? పిలిచిపిల్లనిస్తే యెగిరి కంటోబడుతున్నావే? అని ఒంటికాలిమీద లేస్తుంది. అన్నీ తిని టీ తాగి, సూర్యకాంతం అన్నీకడిగి బోర్లించివచ్చింది,

కామేశ్వరి నవ్వుతున్నది, ఈయదార్థవాదిని చూడాలనే నోము పేరుపెట్టి వచ్చా అక్కడే నోయమన్నది మాఅత్తగారు రోజుకో పిండివంట తొమ్మిదిరోజులు చేయాలి. మీరు చేయ లేరు. నాకు పిల్లవాడితోనూ, యింటి వనితోనూ సరిపోతుంది అయినా ఆనవాయితీ వున్నవాళ్ళే, అమ్మవారికోసం వెలిగించే జ్యోతి తొమ్మిది రోజులూ వెలుగుతూవుండేట్టు కాపాడుతారు యీ వూళ్లో నాకెవరూ తెలియదు అన్నా, ముక్కుమూలిగి. రుసలాగై తేనేం పోనిచ్చింది. మొగుడేమో నసుగుతూ దెప్పు తూ, రైలుభార్జీలు లెక్కచెప్పి రైలెక్కించాడు. దోవలో

వండన్నా కొనుక్కోమని చిల్లరన్నా చేతబెట్టలేదు. అన్నీ వండి కారియర్లో సద్ది నేనే తెచ్చుకున్నా. తప్పుకదా మార్యం. అని వెళ్ళిపోయింది కామేశ్వరం.

3

మూడేళ్లు దొర్లిపోయినై, సూర్యకాంతం పనికానిచ్చిం పేరంటం వెళ్తున్నాను అన్నీ యెదురుగా పెట్టాను. పళ్లేలు గ్లాసులు పెట్టాను. తమ్ముళ్లను పెట్టుకు తినమను వచ్చేప్పటికి తొమ్మిది దాటుతుందేమో తమ్ముడిని తోడు పంపక్కర్లేదు. అని పాఠం వల్లించి వెళ్ళిపోయింది తల్లి యెర్రగాచూసి మూతి విరిచింది. రొట్టెతుంపి తినసాగింది బొత్తిగాపెరవదు అని గొణుక్కున్నది.

సావిత్రీగౌరీవ్రతం చూడటానికి, ప్రసాదం తాంబూలం అందుకోటానికీ చాలామంది పేరంటాండ్రువచ్చారు. హాలు నిండిపోయింది మధ్యలో మందిరం అందులో గౌరీదేవి, పురోహితుడు యథావిధిగా వ్రతవిధానం వల్లెవేస్తూ పూజచేయిస్తున్నాడు. పెళ్లిఅయిన యువతులు చేస్తున్నారు, దీపారాధనలు, పూదొత్తుల పరిమళం అమ్మవారి అలంకారం ఆనందమిస్తున్నాయి.

బాగా వెనకగా గోడదగ్గరగా వున్న ప్రౌఢలు పలకరించు మెల్లిగా మాట్లాడు కుంటున్నారు.

సూరీ! పత్రికలో నీనంబరు కనిపించిందా. కళ్యాణి సూర్యకాంతం చెవిలో నోరుంచి రహస్యంగా అడిగింది.

సూర్యకాంతం ఒడిలో మూడు నెలల పావ నిద్రపోతున్నది.

మీ అక్కాయి కాన్పుకి వచ్చిందా? మీఅమ్మే యీసారి వెళ్లి పురుడుపోసి రావాలా? నీతమ్ముడు పరీక్షబాగా వ్రాశాడా? ఇంటర్లో యేంగ్రూపు తీసుకుంటాడుటా? అన్నది వంగి రహస్యంగా.

నువ్వు తిన్నగా సమాధానమేనాడూ యివ్వవు మూతి ముడుచుకున్నది కళ్యాణి.

సరిగానెయిస్తున్నా నువ్వు మజ్జిగ తాగటం అలవాటు చేసుకో కడుపులోమంట తగ్గుతుంది నాకు మెడిసిన్‌లో సీటొచ్చింది. ఎంట్రెన్సు పాసుకానిదీ యెలావస్తుంది? తప్పిందా లేదా అనే కుతుహలం ఆపుకోలేక అడిగావేమో.

కళ్యాణి అక్కడినించిలేచిపోయి వేరేచోటకూచున్నాది.

సూర్యం! మీబావను యెరుకలపూడి వైద్యానికి తీసికెళ్లారని విన్నామే బాగైందా మతీ! విడుదల చేశారా? ఉద్యోగంలోకి వెళ్లిపోయాడా? వదినవరస అయే దూరపుబంధువడిగింది

మీ అమ్మాయి విడాకుల దావా పెండింగ్‌లో వున్నదన్నారే. రెండేళ్ళు కాలేదూ? లాప్రకారం రెండేళ్ళువేచి వుండాలన్నారే యెంతవరకూ వచ్చింది? మీఅమ్మాయికి మీరు పెట్టిన లక్షరూపాయల కిమ్మతుగలనగలూ యిచ్చేస్తారా? పెళ్లి ఖర్చులు లక్షాయాభై వేలూ తిరిగిరావనుకుంటా మీ అమ్మాయి శ్యామసుందరి యోగాసెంటర్‌కి వెళ్తున్నదా? మానసిక ఆరోగ్యానికి అదేమంచిథెరపీ అనివిన్నాను. దాంతో ఉదరక

పోతేభూతవైద్యం. లేదా హోమియో, అన్నది పాపవంకె చూస్తున్నది. వదినవరసామె యెటో చూపు మళ్లించింది.

సూర్యకాంత పక్కనవున్నమరో వదిన సూర్యకాంతాన్ని నెట్టి నవ్వింది చెవిలో పూదింది. బాగా అంటించావు.

పూజముగిసింది. ప్రసాదం పండూ తాంబూలం పంచి దణ్ణంపెట్టి అక్షింత వేయించుకున్నారు వ్రతం చేసినవారు.

కామేశ్వరి వచ్చి పాపనందుకుని బుజానవేసుకున్నది పక్కనున్న పిల్లవాడిని సూర్యకాంతం యెత్తుకున్నది.

రా సూరీ! బండిలో పోదాం తొమ్మిదిన్నరదాటింది. అన్నది కామేశ్వరి అంతా యిళ్లకెళ్తున్నారు.

దాన్ని ప్రలకరించవద్దంటే బుద్ధిరాదేంనీకూ? అని అని పించుకో అత్తగారా అని, నువ్వు ఒకటంటే అది నాలుగన గలదు.

అంతనోటిదుడుకు మనిషి వైద్యమెట్లా పూర్తిచేస్తుందో! చేసినా వైద్యవృత్తి యెలా వెలిగిస్తుందో! చూడాలి. సరసమే లేదు యెప్పుడూ విరసమే, పుల్లవిరుపు మాటలూ దీనికెలాటి మొగుడొస్తాడో! యిదెన్నాళ్ళు కాపరం చేస్తుందో?

అసలు పెళ్లంటూ అవుతుందా అని ప్రశ్న!

అసలు దానికి అందరియిళ్లలో సంగతులూ కుటుంబంలోని విష యాలూ యెలాతెలుస్తాయో! చదువు వెలిగిస్తున్నడగా.

బడినిండా దాని బోయ్ ఫ్రండ్సే. కాలేజీలో లెక్చరర్లతో చాలా చనవుగాతిరిగేది మరి మొదటి రాంకురావద్దూ? ఊరికెనే వస్తుందా రాంకూ?

రేపు ప్రొఫెసర్ల నందరినీ ఆడిస్తుందేమో ఈబంధువిరోధిని వాళ్లెట్లా మెచ్చుతారో!